మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 08-07-2025 | సంపుటి : 14 | సంచిక :32 | పేజీలు :8 | వెల : 3 |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 08-07-2025 | Volume :14 | Issue:32 | Pages:8 | Cost 3/ |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## అర్జెంటీనా అధ్యక్షుడికి
# అరుదైన బహుమతులు



ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం అర్జెంటీనాలో పర్యటించారు. ఈ సందర్భంగా అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీకి ఫుచ్‌సైట్ రాతి పునాదిపై చేతితో చెక్కిన వెండి సింహాన్ని, మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ఇచ్చారు. ఈ వెండి సింహం రాజస్థాన్ ప్రఖ్యాత లోహపు పనితనానికి, రత్నాల కళాత్మకతకు అద్భుతమైన ఉదాహరణ.వెండి సింహం

ఈ వెండి సింహం ధైర్యం, నాయకత్వాన్ని సూచిస్తుంది. "స్వస్థత, స్థితిస్థాపకత రాయి"గా పిలువబడే ఫుచ్‌సైట్ స్థావరం సహజ సౌందర్యం, అర్థాన్ని జోడిస్తుంది. భారతదేశంలోని ఖనిజ సంపన్న ప్రాంతాల నుండి సేకరించిన వెండి, ఫుచ్‌సైట్‌లను ఉపయోగించి నైపుణ్యం కలిగిన రాజస్థానీ కళాకారులచే రూపొందించబడిన ఈ భాగం దేశం గొప్ప కళాత్మక, భౌగోళిక వారసత్వాన్ని అందంగా ప్రతిబింబిస్తుంది.

మధుబని పెయింటింగ్

బీహార్‌లోని మిథిలా ప్రాంతం నుండి వచ్చిన భారతదేశపు పురాతన జానపద కళా సంప్రదాయాలలో ఒకటైన సూర్యుని మధుబని పెయింటింగ్‌ను అందంగా

2 లో

# తెలంగాణ మహిళలు
# ప్రపంచంతో పోటీ పడుతున్నారు



హైదరాబాద్: ప్రకృతిని మనం కాపాడితేనే.. ప్రకృతి మనల్ని కాపాడుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ) వ్యాఖ్యానించారు. 'వనమే మనం%ౌ% మనవేు వనం' అని పెద్దలు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పుకొచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధానమంత్రి నరేంద్రవోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో ఓ మొక్కను నాటాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మీ పిల్లల్లాగే వాటిని సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా వచ్చదనంతో నిండిపోతుందని ఉద్గాటించారు. ఇవాళ(సోమవారం) ప్రొఫెసర్ జయుశంకర్ వ్యవసాయు విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం- 2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవాన్ని సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వేం నరేందర్ రెడ్డి. పీసీసీఎఫ్ డా. సువర్ణ, ఇతర అటవీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం అటవీ శాఖ %ఎవీణూ% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.మహిళలను ప్రోత్సహిస్తూ తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని గుర్తుచేశారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదని.. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని పేర్కొన్నారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని వెల్లడించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను చూసి మిస్‌వరల్డ్ పోటీదారులు అభినందించారని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి బస్సులకు మహిళలు యజమానులు అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. హై టెక్ సిటీ పక్కన మహిళా శక్తి భవన్ నిర్మించామని గుర్తుచేశారు. ఐకేపీ సెంటర్ల ద్వారానే వడ్ల కొనుగోలు జరుగుతోందని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఆడబిడ్డలను పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల వరకు మంత్రివర్గంలో మహిళలు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ తెచ్చిందే కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. త్వరలోనే చట్టసభల్లో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్ రాబోతుందని ప్రకటించారు. 51 అసెంబ్లీ స్థానాలు మహిళలకు రిజర్వ్ కానున్నాయని చెప్పుకొచ్చారు.

51కి మరో పది కలిపి మహిళలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

2 లో

## రేవంత్ రెడ్డివి అన్నీ అబద్ధాలే: కేటీఆర్



హైదరాబాద్, జులై 07: సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయలేదని చెప్పారు.

2 లో

# వారిపై దాడి చేశారో ఖబడ్దార్..
## బీఆర్ఎస్‌కు రామచందర్ రావు వార్నింగ్

హైదరాబాద్, జులై 7: మీడియా సంస్థలపై బీఆర్ఎస్ దాడులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలపై బీఆర్ఎస్ మూకలు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు పోలీసుల నంచి సమాచారం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. ప్రజలు ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించినా బుద్ధి రాలేదన్నారు. మీడియా సంస్థలపై గులాబీ శ్రేణుల దాడులు దుర్మార్గమని వ్యాఖ్యలు చేశారు. మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి సంస్థలకు రక్షణ కల్పించాలని బీజేవైఎం కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశారు. ఏదైనా తప్పుగా రాస్తే న్యాయపరంగా చర్యలు తీసుకోవాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులు చేస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇకపై మీడియా సంస్థలపై, అమాయక ప్రజలపై దాడులు చేశారో ఖబడ్దార్.. అంతు చూస్తామని హెచ్చరించారు. మీడియా సంస్థలను బీజేపీ గౌరవిస్తోందన్నారు. తమకు వ్యతిరేకంగా రాసినా, కథనాలు ప్రచారం చేసినా తప్పులుంటే సరిదిద్దుకుంటామని తెలిపారు. కావాలని తప్పుడు వార్తలు రాస్తే చట్ట, న్యాయపరంగా ముందుకు వెళతామే తప్ప దాడులు చేయబోమని చెప్పారు. ఎందుకంటే వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవించే పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు.



'మీడియా సంస్థలపై దాడులు చేశారో ఖబడ్దార్... టీ న్యూస్ అంతు చూస్తాం' అంటూ బీఆర్ఎస్ నేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వార్నింగ్ ఇచ్చారు.

## మెడిసిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలి

హైదరాబాద్: కొత్త టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మెడికల్, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ త్వరగా కొనుగోలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ సచివాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి దావోదర రాజనరసింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడారు. డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఫర్నీచర్ కొనుగోలు చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ నిర్దేశించారు. కొత్త హాస్పిటళ్లకు పేషెంట్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ఆ అంచనాలకు తగ్గట్లుగా ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సరిపడా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెడిసిన్ సరఫరాపై వివిధ విభాగాల హెచ్‌వోడీలని అడిగి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన అన్ని మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా? లేవా అని డీఎంఈ, వీవీపీ కమిషనర్, డీహెచ్‌ను అడిగారు. సీజనల్ వ్యాధుల కాలం కావడంతో పేషెంట్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని, ఇందుకు అనుగుణంగా మందులు అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు.

సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో కనీసం మూడు నెలలకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని

2 లో



## వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 సీట్లు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు టికెట్లపై సీఎం రేవంత్ కీలకవ్యాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమల్లోకి వస్తుందన్నారు. మహిళలకు 60 సీట్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటా అని రేవంత్ భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. రాంజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తెలంగాణకు పచ్చని చీరను కప్పేందుకు మనందరం కృషి చేయాలి" అని సీఎం పిలుపునిచ్చారు. వ్యవసాయ

2 లో



## అక్టోబర్ 2లోగా
# భూ సమస్యల పరిష్కారం



ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తోంది ఏపీ సర్కార్. ఆధార్, సర్వే నెంబర్లను అనుసంధానించి భూ సమస్యల చిక్కుముళ్లను విప్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 2ని డెడ్‌లైన్‌గా పెట్టుకుని పని చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలో వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయుం తీసుకున్నారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు.రూ. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు. ఫ్రీ హోల్డ్ భూములు, రైతులకు కొత్త పాస్ బుక్స్, రెవెన్యూశాఖలో ఉన్న సమస్యలు, భూ సంస్కరణల పై సమీక్ష నిర్వహించారు భూసమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై రివ్యూ చేశారు. రెవెన్యూ శాఖలో మార్పులు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. రెవెన్యూ యంత్రాంగంలో ఉద్యోగులు,

2 లో



# తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారు:

సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ (సోమవారం) ఢిల్లీలో పర్యటించనున్నారు. మధ్యాహ్నానికి ఢిల్లీకి సీఎం చేరుకోనున్నారు. రెండు రోజుల పాటు ముఖ్యమంత్రి ఢిల్లీలోనే ఉండనున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలవనున్నారు. మధ్యాహ్నం 2.30కి కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. తెలంగాణ రాష్టానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై సీఎం చర్చించనున్నారు. కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి మాట్లాడనున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

రాష్ట్రానికి యూరియా కోటా పెంచాలని కోరనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. అలాగే బనకచర్ల అంశంపై మరోసారి కేంద్రమంత్రిని కలిసి చర్చించనున్నారు. ఇప్పటికే బనకచర్ల అనుమతులని పర్యావరణ కమిటీ నిరాకరించింది. మరోసారి బనకచర్ల ప్రాజెక్ట్‌ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న నిధులపై కేంద్రమంత్రులను కలవనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో నిధుల ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచనున్నారు. 42 శాతం రిజర్వేషన్ ఆమోదంపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సీఎం చర్చించనున్నారు. విభజన సమస్యల పరిష్కారానికి ఢిల్లీ పెద్దలతో భేటీ కానున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

# అర్జెంటీనా అధ్యక్షుడికి అరుదైన బహుమతులు

ప్రదర్శిస్తుంది. బోల్డ్ లైన్లు, క్లిష్టమైన నమూనాలు, సహజ రంగులకు ప్రసిద్ధి చెందిన మధుబని కళ సాంప్రదాయకంగా పండుగల సమయంలో శ్రేయస్సును తీసుకురావడానికి, ప్రతికూలతను దూరం చేయడానికి గోడలను అలంకరిస్తుంది. ఈ పెయింటింగ్ సూర్యుడిని హైలైట్ చేస్తుంది. ఇది శక్తి, జీవితానికి ప్రతీక, దాని చుట్టూ వివరణాత్మక పూల సరిహద్దులు, ప్రతి స్థలాన్ని నింపే మూలాంశాలు ఉన్నాయి. ఇది శైలి ముఖ్య లక్షణం. సాంస్కృతిక వారసత్వం, కచ్చితమైన హస్తకళలో పాతుకుపోయిన ఇది ఒక అలంకార వస్తువు, భారతదేశ శాశ్వత జానపద కళాత్మకతకు ఒక శక్తివంతమైన నివాళి.

# రేవంత్ రెడ్డివి అన్నీ అబద్ధాలే: కేటీఆర్

సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు.పదేళ్ల పాటు తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## అవసరమైన అన్ని మెడిసిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలి

టీజీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు మంత్రి దామోదర రాజనరసింహ.ఆయా ఆస్పత్రుల్లో ఉన్న ప్లేట్‌లెట్ సపరేషన్ మిషన్లు మంచిగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు. టీ డయాగ్నస్టిక్స్ హబ్స్‌లో అన్నిరకాల టెస్టులు, స్కాన్లు చేయాలని మంత్రి నిర్దేశించారు. ఒక్క టెస్టు కోసం కూడా పేషెంట్‌ను బయటకు పంపించొద్దని, ప్రతి పీహెచ్‌సీలోనూ టెస్టులు అవసరమైన పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించాలని, 24 గంటల్లోగా రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గతేడాది కొత్తగా ప్రతి జిల్లాలోనూ మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, ఆయా స్టోర్లకు పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లోనూ బిల్డింగుల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మెడికల్ కాలేజీలు అన్నింటిలోనూ సీటీ స్కాన్ మిషన్లను అందుబాటులోకి తీసుకువచ్చామని, అలాగే అవసరమైన చోట ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటుకు తమ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్ఐ మిషన్ల కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశించారు.

## అక్టోబర్ 2లోగా భూ సమస్యల పరిష్కారం

రెవెన్యూ యంత్రాంగంలో ఉద్యోగులు, అధికారుల కొరత, పనిభారం వంటి అంశాలపై సమీక్షా సమావేశంలో చర్చ జరిగింది. ప్రతి భూమికి సంబంధించి సమగ్ర సమాచారం ఉండేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సమీక్షలో నిర్ణయించారు. క్యూఆర్ కోడ్ ఉండే పాస్ పుస్తకాలు తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు వివిధ రకాల భూములకు%ా% రంగుల పాస్‌బుక్కులు కేటాయించాలని నిర్ణయించారు ఆగస్టు 15 నుంచి ఉచితంగా వాటిని పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.ఇక 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా భూముల రీసర్వే పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రతి పేదవాడికి నివాసయోగ్యమైన ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు మంత్రి అనగాని. ఇక జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయించామని అనగాని తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 సీట్లు

వర్సిటీలో ఆయన మొక్కలు నాటారు. బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్క నాటారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం తిలకించారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 18.03 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు టికెట్లపై సీఎం రేవంత్ కీలకవ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోంది%ా% వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమెల్యే సీట్లు ఇచ్చేబాధ్యత నేను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.అయితే లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీశక్తి వందన్ అధినియమ్'బిల్లును గతంలోనే పార్లమెంటులో ఆమోదం పొందింది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే 2029 లోక్‌సభ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ల చట్టం అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లు ముమ్మాటికీ తమదేనని కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటోంది. ప్రస్తుత లోక్‌సభలో 82 మంది మహిళలున్నారు. రిజర్వేషన్ల చట్టంతో ఈ సంఖ్య 181కి చేరే అవకాశం ఉంది. లోక్‌సభలో, శాసనసభల్లో 33 శాతం సీట్లను మహిళలకు రిజర్వ్ చేస్తారు. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఈ సీట్లను భర్తీ చేస్తారు. రాజ్యసభలో, రాష్ట్రాల శాసన మండలిలో ఈ రిజర్వేషన్లు వర్తించవు.

# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన -గొల్లపల్లి మాజీ ఉపసర్పంచ్





**జనగామ జిల్లా, దేవర్పుల జూలై 07(నమస్తే హైదరాబాద్) :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సత్యనారాయణ మరియు మండల నాయకులు ఏల సుందర్ ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తీగల యాకన్న మరియు తండ నరేష్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీగల పురుషరాములు, తీగల యాదగిరి,తీగల సోమయ్య, నూకల యాదగిరి, బట్ట సైదులు, బట్ట వేణు, రామగిరి ఉపేందర్, గుండ్ల పాండు,తీగల ఐలయ్య, తీగల యాకయ్య, జక్కి అంజయ్య, తీగల సుదర్శన్, జవారపు వీరస్వామి, జవారపు వెంకన్న, కోనేటి రామచంద్రు, వర్రె అంజయ్య, తీగల కొండయ్య, మేకల రవి, బట్ట పరశురాములు, బటమైసయ్య, తీగల భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా ఆర్టిస్ట్ ఫిష్ వెంకట్ ను పరామర్శించిన గబ్బర్ సింగ్ గ్యాంగ్...

## హీరో విశ్వక్సేన బాబు ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును వాళ్ల ఫ్యామిలీకి అందజేసిన గబ్బర్ సింగ్ బృందం...

**నమస్తే హైదరాబాద్ మేడిపల్లి జూలై 7 :**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గత కొన్ని రోజులుగా ఆర్ బి ఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సినిమా ఆర్టిస్టు కామెడియన్ ఫిష్ వెంకట్ ను పరామర్శించిన గబ్బర్ సింగ్ కామెడియన్ గ్యాంగ్ అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఫిష్ వెంకట్ కు ధైర్యం చెప్పారు అనంతరం సినిమా హీరో విశ్వక్సేన బాబు ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును వాళ్ల ఫ్యామిలీ మెంబర్లకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నాడు అని తెలవగానే సహాయం అందించిన విశ్వక్సేన హీరోకి కృతజ్ఞతలు తెలిపారు. ఫిష్ వెంకట్ అన్న త్వరగా కోలుకోవాలని మళ్లీ సినిమా ఫీల్డ్ లో మాతోపాటు నటించి మంచి పేరు సంపాదించాలని ఆ దేవుని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గబ్బర్ సింగ్ రమేష్, గబ్బర్ సింగ్ సాయి, గబ్బర్ సింగ్ రామ్ సన్ రాజ్, ప్రవీణ్, నాగేష్, కందికంటి అమర్, పిఎస్పీకే సాయి, ఓగు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



**ఉప్పల్, జూలై 7 ( నమస్తే హైదరాబాద్ ):** 52 లక్షల రూపాయల వ్యయంతో నాచారం డివిజన్ లోని శ్రీ రాఘవేంద్ర నగర్ లోని నాలుగు వీధుల్లో, రాజీవ్ నగర్ లలో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర నగర్ లో నెలకొన్న మంచినీటి సమస్యను కూడ తొందరలోనే పరిష్కరిస్తామని తదనంతరం సిమెంటు రోడ్లు కూడ వేయిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

చాలాకాలంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే, కార్పోరేటర్ లకు స్థానిక బస్తివాసులు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు, రాజీవ్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణా ప్రాంథియ సిప్ అబాకస్ ప్రాడిజీ-2025 పోటీలో ప్రతిభ చాటిన హబ్సిగూడ విద్యార్థులు

**ఉప్పల్, జూలై 7 ( నమస్తే హైదరాబాద్ ):** శంషాబాద్ లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ ప్రాంతీయ స్థాయి సిప్ అబాకస్ పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని హబ్సిగూడ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కవిత గంప తెలిపారు. తమ విద్యార్థులు

ఈ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ 66 ఇన్స్టిట్యూట్లు పాల్గొనగా హబ్సిగూడ విద్యార్థులు సెకండ్ రన్నరప్ గా నిలిచారు.3100 మంది విద్యార్థులు పాల్గొనగా హబ్సిగూడ నుండి 100 మంది పాల్గొని వివిధ విభాగాల్లో 76 మంది రన్నర్-ఆప్, బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులను సాధించారు.నేతి విద్యార్థులకు మార్కులు ఒక్కటే లక్ష్యం కాదు. బుద్ధి వికసత, ఏకాగ్రత, పరిస్థితులకు అనుగణంగా సమస్యను తక్షణమే పరిష్కరించే సమర్థత నేటి తరం పిల్లలకు ఎంతో అవసరమన్నారు. అలాంటి వారే రాబోయే రోజుల్లో ప్రత్యేకమైన గుర్తింపు కలిగి సమాజానిక ఆదర్శంగా నిలుస్తారు. అంతరిక్షానికి అనుసంధానం అవుతున్న ఈ ప్రస్తుతము కంప్యూటర్ యుగంలో మీ బాలల బంగారు భవిష్యత్తుకు అబాకస్ శిక్షణ ఒక గీటురాయి లాంటిదని నిర్వాహులు తెలిపారు.బోధనా సిబ్బందికి నిర్వాహకులు కవిత,సురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను అభినందించారు.



## ఒకే ఒక అస్థికయినా ఇవ్వండి - 8 మంది కార్మికుల కుటుంబాల ఆవేదన

సిగాచి పరిశ్రమ లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదు. ఎక్కడి నుంచో పొట్టకూటి కోసం వచ్చిన కార్మికులు అగ్నికి ఆహుతి అయ్యారు. చెట్టంత మనిషిని, చివరికి మాంసం ముద్దలాగా ఓ చిన్న పెట్టెలో పెట్టి ఇస్తే ఆ కుటుంబ సభ్యుల ఆవేదన అంతా ఇంతా కాదు. సిగాచి ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన వారి వేదన మాటల్లో వర్ణించలేం. మరణించిన వారిని కడసారి చూసుకునే అవకాశమూ దక్కలేదని చాలా మంది తల్లిడిల్లుతున్నారు. ఇప్పటి వరకు 42 మంది చనిపోయారని అధికారులు ప్రకటించారు. వీరిలో అత్యధికుల మృతదేహాలను వస్త్రాల్లో కట్టి ఇచ్చేశారు. ముఖాలనూ గుర్తుపట్టలేని పరిస్థితి ఉండటంతో.. అలాగే తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. ఈ ప్రమాదంలో ఆచూకీ గల్లంతయిన తొమ్మిది మందికి సంబంధించి కేవలం ఎముకలు, ఇతరత్రా అవశేషాలు మాత్రమే దొరికాయి. ఒకే ఒక్క అస్తిక ఇచ్చినా, అంత్యక్రియలు నిర్వహించి, వారి ఆత్మలు శాంతించేలా చూస్తామని కుటుంబసభ్యులు రోదిస్తూ వేడుకుంటున్నారు.

# ఉప్పల్ లో మహంకాళి బోనాలు ఈనెల 31న

- దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు
- ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి,ఈఓ వీరేశం



**ఉప్పల్, జులై 7 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ లో మహంకాళి అమ్మవారి బోనాలు ఈ నెల 31న నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానించింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఉప్పల్ లోని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ప్రకటించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ లో తొలిసారిగా మహంకాళి అమ్మవారి బోనాలను ఈ నెల 31న నిర్వహించాలని నిర్ణయించినట్టుగా తెలిపారు. బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చేస్తుందన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. సమావేశంలో ఈవో వీరేశం, కమిటీ ప్రతినిధులు మాశెట్టి రాఘవేందర్,గుమిడెల్లి కృష్ణ,అలుగుల్ల అనిల్ కుమార్,మేనంపల్లి ఆండాళ్లు,దేవాలయ అర్చకులు నవీన్ కుమార్ శర్మ,బికుమల్ల అంజయ్య గుప్తా,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,మేనంపల్లి శ్రీశైలం,నరేష్ ముదిరాజ్ ,గుమిడేలి రాజు వివిధ కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ సమస్యలను పరిష్కరించాలి

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్, నాయకులు



**ఉప్పల్, జులై 7 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మార్నేని ఫనీంద్ర ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు ఉప్పల్ డీసీ ఆంజనేయులు ని కలిసి డివిజన్ లోని పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఫనీంద్ర మాట్లాడుతూ డివిజన్ లోని ఉప్పల్ హిల్స్ ప్రధాన రహదారి లో గత మూడు నెలల కింద పడిన పెద్ద గుంతను పూడ్చకుండా ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పటించుకోవట్లేదని ,ఇప్పటికే మూడు నాలుగు సార్లు లారీ , కార్లు, ద్విచక్రవాహనాలు పడిపోతున్నాయని కమిషనర్ కు ఫణీంద్ర వివరించారు. స్కూల్ పిల్లల వాహనాలు, పాదచారులు కుడా ఇబందిపడ్తున్నారని కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చారని , శానిటేషన్ సిబంది కూడా 20 రోజులకోసారి మాత్రమే వస్తున్నారని ఆరోపించారు. ఉప్పల్ హిల్స్ కాలనీ వాసులు సమస్యలు విన్నవెంటనే డీసీ, సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు శామీర్పేట్ ధర్మారెడ్డి , డివిజన్ ప్రధానకార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ , ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్ , కోశాధి కారి దువ్వాల రమేష్ , కార్యదర్శి స్వామిగౌడ్,సీనియర్ నాయకులు నగేశ్ గౌడ్ , శ్రీధర్ గుప్తా , పకీర్ నర్సిరెడ్డి , ఈగ లక్ష్మణ్ , రామయ్య , శివ , వెంకట్ , జయరాం , నవీన్ , వినయ్ ,అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరదలో కొట్టుకువచ్చిన ప్యాకెట్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు సంభవించిన నేపథ్యంలో ఓ ఆశ్చర్యకర ఘటన వెలుగుచూసింది. దమ్మపేట%-%అశ్వారావుపేట మండలాల సరిహద్దులోని ఆయిల్ ఫామ్ తోటలో దాచి ఉంచిన 100 కిలోల గంజాయి ప్యాకెట్లు వరదనీటిలో బయటపడిన ఘటన కలకలం రేపుతోంది. ఆదివారం కురిసిన భారీ వర్షాల వల్ల తోటలో భూమిలో దాచిన గంజాయి ప్యాకెట్లపై వేసిన చెత్త, మట్టి వర్షపు ప్రవాహంతో కొట్టుకుపోయాయి. దీంతో ప్యాకెట్లు పూర్తిగా బయటపడిపోయి వరద నీటిలో కొట్టుకొచ్చాయి. వాటిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మొత్తం 44 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో ప్యాకెట్ దాదాపు 2.25 కిలోల చొప్పున ఉండగా, మొత్తం దాదాపు 100 కిలోల గంజాయిగా అంచనా వేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ మార్కెట్లో రూ. 50 లక్షల పైమాటే ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయి ఎక్కడి నుంచి తరలించారు? ఎవరు దాచారు? ఎక్కడికి తీసుకెళ్లాలని ప్లాన్ చేశారు? ఆయిల్ ఫామ్‌కు గంజాయి ఎలా వచ్చింది? వంటి అంశాలపై పోలీసులు లోతైన విచారణ చేస్తున్నారు.

# బీరప్ప గడ్డ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్



**ఉప్పల్, జులై 7 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలు సమస్యలపై బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్ ఆంజనేయులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలపై సభ్యులు మాట్లాడుతూ తమ కాలనీలో ఓపెన్ డ్రైనేజీ కొత్త లైన్ వేయాలని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శివకుమార్ , సామల నాగరాజు, పిట్ల శ్రీనివాస్, పేరం సుదర్శన్, శివకుమార్, పేరం దేవేందర్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చేతుల్లో దేశ భవిష్యత్తు

## మాస్టర్జీ విద్యాసంస్థల ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్




**కాజీపేట, జూలై 07 (నమస్తే హైదరాబాద్)** విద్యార్థుల చేతుల్లో దేశ భవిష్యత్తు ఉందని కుడా మాజీ ఛైర్మన్, మాస్టర్జీ విద్యాసంస్థల ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. సోమవారం మడికొండ మాస్టర్జీ పాఠశాల స్టూడెంట్ కౌన్సిల్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచి లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు శ్రమించాలని, మంచి భవిష్యత్తును పొందాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని , సామాజిక స్పృహ కలిగి ఉండాలని కోరారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని చెప్పారు. కౌన్సిల్ లో ఎన్నికైన హెడ్ గర్ల్ ముక్తి, హెడ్ బాయ్ మల్లేశ్వర్, మిగతా విద్యార్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షీలో, వైస్ ప్రిన్సిపాల్ శిరీష, ఏవో రమేష్ బాబు, సుధాకర్, మహేష్, సంగీత, మధుసూదన్ , విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డివిజన్ లోని సమస్యలపై పర్యటించిన జోనల్ కమీషనర్,కార్పొరేటర్ రాగం పాదయాత్ర

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లో హౌనెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై హౌశేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే హౌడిప్యూటీ కమీషనర్ ప్రశాంతి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గోపినగర్, నెహ్రూనగర్, లింగంపల్లి, పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు. బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్ల హౌఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్ . కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు, పలు కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్, పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు, అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష, ఏఎంహెచ్ఓ హౌడాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, యుబిడీ మేనేజర్ విక్రమ్ చంద్ర, యూబిడి హౌడిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, యుబిడీ హౌఏంటమలజీ ఏఈ తనూజ, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్, సురేష్, కృష్ణ, యుబిడీ హౌసూపెర్వైసర్ గోపాల్, ప్రభాకర్, రేణు, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# వేలేరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం మరియు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు





**వేలేరు జూలై 7 (నమస్తే హైదరాబాద్):** వేలేరు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, మండల అధ్యక్షులు హన్మకొండ మనోజ్, కనుకం రాజయ్య, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వేలేరు మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సద్దాం హుస్సేన్ మరియు హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతిసాగర్ హాజరై టెంకాయ కొట్టి జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సం? కాలంలోనే ఎస్సీ వర్గీకరణ చేసింది అని గుర్తు చేశారు "పద్మశ్రీ కృష్ణ మాదిగ రాజీలేని పోరాటం వర్గీకరణ ఫలితం అని అన్నారు. ఈ అవకాశం అందిపుచ్చుకోని మాదిగలు సామాజిక , ఆర్థిక, రాజకీయంగా ముందడుగు వేయాలన్నారు. నేను మాదిగ బిడ్డను అని గర్వంగా రొమ్ము విరిచి చెప్పుకునే విధంగా చేసిన గొప్ప వ్యక్తి కృష్ణ మాదిగ అని అన్నారు%ఌ% కార్యక్రమంలో అక్కల శంకర్, కోడూరి కరుణాకర్, జోగు సారయ్య, జోగు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కనుకం సాంబరాజు, పూర్ణచందర్, ఏసు, మోతె మొగిలి, చంద్రయ్య, మోతె కనుకయ్య, గంగయ్య, రవి, రామంచ సుధాకర్, ధర్మేంద్ర,భిక్షపతి, వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు

# గవర్నర్ చేతులా మీదగా డాక్టరేట్ అందుకున్న సిరాజుద్దీన్




**హనుమకొండ జులై 7 నమస్తే హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిస్ట్ దేవ్ వర్మ చేతుల మీదుగా వరంగల్ ఎల్లం బజార్ కు చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మహమ్మద్ సత్తార్ పెద్దకుమారుడు మహమ్మద్ సిరాజిద్దీన్ ఎంబీఏ ఫైనాన్స్ మేనేజ్మెంట్ ఆఫ్ ఫైనాన్స్ విద్యలో డాక్టరేట్ సోమవారం కాకతీయ యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డాక్టరేట్స్ పట్టా పంపిణి లో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ డాక్టరేట్ పట్టాను మహ్మద్ సిరాజుద్దీన్ అందుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఓ చినతల్లి- చావు నిన్ను ఇలా వెంటాడిందా..?

పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఆడుకుంటున్న సమయంలో ఫ్యాన్‌కు టవల్ చుట్టుకుని.. ఉరి పడి తొమ్మిదేళ్ల చిన్నారి మృతిచెందింది. ఇంట్లో కరెంట్ లేకపోవడంతో అక్క, తమ్ముడు.. ఇంట్లోని ఫ్యాన్‌కు టవల్ చుట్టుకుని ఆడుకుంటున్నారు. ఒక్కసారిగా కరెంట్ వచ్చి..ఫ్యాన్ తిరగడంతో టవల్ చిన్నారి మెడకు చుట్టుకుంది. దీంతో తొమ్మిదేళ్ల సహస్ర అనే చిన్నారి వెంటనే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో సహస్ర తల్లిదండ్రులు ఇంట్లో లేరు. వారు బయట వెళ్లిన సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఇంటికి వచ్చాక పాపను అచేతనంగా చూసి షాకైన కుటుంబ సభ్యులు.. వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## అన్ని విధాలుగా మహిళలకు అండగా ఉంటాం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఈరోజు ప్రత్యేక పట్టణ మహిళా సమైక్య మీటింగ్ ను కార్పొరేటర్ వార్డ్ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023 - 2024 మరియు 2024- 2025 సంవత్సరానికి గాను ప్రభుత్వము ఈ వారంలో జమ చేయడానికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వార్డ్ స్థాయిలో సమైక్య మీటింగ్లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను అందరికీ తెలియజేయవలసిందిగా సూచించమని అన్నారు. సర్కిల్ పరిధిలో మంజూరైనటువంటి వడ్డీ లేని రుణాల చెక్కులను త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణీ కార్యక్రమం చేపడతామని అన్నారు. ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్ మరియు యూసీడి సిబ్బంది, టీ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు వీణ, శేరిలింగంపల్లిలోని సమైక్య అధ్యక్షురాళు ,, ఆర్ పీ లు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు రుణాలపై ప్రభుత్వం వడ్డీ మాఫీ.. .

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : డ్వాక్రా మహిళలు తీసుకున్న హౌరుణాలపై ప్రభుత్వం వడ్డీ మాఫీ చేయడం హర్షణీయమని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ హౌమంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు.సోమవారం చందానగర్ వేముకుంట మహిళా భవన్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ హౌరాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మహిళా సమాఖ్య సభ్యులు,టౌన్ లెవల్ ఫెడరేషన్ సభ్యులు నగరంలోని మహిళలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆమె కోరారు.మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు



## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం





**నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్)** : ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం సమీపంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవన్ని మరియు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి 60 వ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు.

## ఉద్యోగం కోసమని వచ్చాడు.. బాత్‌రూమ్‌లో శవమై కనిపించాడు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసైన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. హాస్టల్ బాత్‌రూమ్‌లో టవాల్‌తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వీర్లపల్లి పవన్ (24) అనే యువకుడు కొన్నేళ్ల క్రితం ఉద్యోగం కోసం హైదరాబాద్‌కు వచ్చాడు. బేగంపేట్‌లో ఉన్న ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం రావడంతో.. జాబ్ చేస్తూ ఎల్లారెడ్డిగూడలో ఉన్న ఓ బాయ్స్ హాస్టల్‌లో ఉండి జీవనం సాగిస్తున్నాడు. అయితే పవన్ గత కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డట్టు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు.

# మహిళా శక్తి వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):**సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళా శక్తి వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పట్టణ సమాఖ్య మహిళా మీటింగ్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గం మహిళా సమాఖ్య సభ్యులు, సిఈవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మొట్టమొదటిసారిగా కూకట్ పల్లి నియోజకవర్గంలోనే ఆనాడు పావలా వడ్డీ రుణాలు ప్రారంభించామని అది రాష్ట్రవ్యాప్తంగా విస్తృతమై నేడు ఎంతో మంది మహిళలకు చేయూతని అందిస్తుందని, ఈనాడు మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా వారికి చిన్న పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా తక్కువ వడ్డీలతో రుణాలు అందించేందుకు ఏర్పాటు చేసే విధంగా వారికి అవగాహన కల్పించాలని, బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం ఏవిధంగా అందుతుందో వారికి తెలియ చెప్పాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలోని చాలామంది మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా శిక్షణ అందించి కుట్టుమిషన్లు కూడా అందించామని ఇంకా అనేక రంగాల్లో వారు ఉన్నత స్థితికి చేరుకోవడానికి సహకారం అందించే విధంగా కృషి చేస్తామని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి తగిన సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, సబి య గౌసుద్దీన్. మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి..

### బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి







**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని ఎంపిటిసి పరిధిలోని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలని జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, కడవెండి ఇంచార్జ్ బస్వ మల్లేష్. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా గెలిచే పార్టీ బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా 16000 వేలుఇస్తాం అని చెప్పి 12000 రూపాయలు ఇస్తున్నామని చెప్పడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు. కౌలు రైతుకు కూడా రైతు భరోసా ఇస్తామని ఎందుకు ఇవ్వలేదని అన్నారు. ఆటో అన్నలకి ఇస్తానన్న 10000 వేలు ఎందుకు ఇవ్వలేదని ప్రభుత్వ నిలదీయాలని తెలిపారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కోసం ప్రతి గడపగడపకు బయలుదేరి కంకణం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో, మండల ఇన్చార్జి గాంధీ నాయక్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, జోగు సోమ నరసయ్య, రామ్ సింగ్. గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## దేవరుప్పుల ఏపీవో కమ్మగాని శ్రీనివాస్ గౌడ్ మృతి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

### కమ్మగాని శ్రీనివాస్ గౌడ్ మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏపీవో గా విధులు నిర్వహిస్తున్న కమ్మగాని శ్రీనివాస్ గౌడ్ గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల వలన మనస్థాపానికి గురై సోమవారం ఉదయం గుండె పోటుతో మరణించడం జరిగింది .విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు.ఎన్నికల వేల ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కగానే ఉద్యోగులకు కనీసం వేతనాలు కూడా ఇవ్వకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీసే పాలన ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతుంది అని వారు అన్నారు. ప్రతినెల ఒకటవ తారీఖున అందరికి జీతాలు ఇచ్చామని పొంకనాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటి అని విమర్శించారు.

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం




**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కేటీఆర్ కాలనీ బ్లాక్ నెంబర్ 188లో నివసించే జమ్ములమ్మ (74) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డి.వి.జి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. గౌస్, అలీ, మున్నీ, రషీదా, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించిన పడమటింటి నరసింహ




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలో 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, ఎమ్మార్పీఎస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహ మాదిగ జెండా ఆవిష్కరించారు, అలాగే గౌరవ మాన్యశ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ అన్న పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు బట్ట యాదగిరి,కొంగరి రాములు, బట్ట కొండయ్య మల్లయ్య,ఎల్లయ్య, జోగు సుదర్శన్. జోగు కిరణ్ మాదిగ, సులుగూరి మహేష్. జోగు మనోజ్ జలగం నరేష్ ,వేణు తాళ్ల పెల్లి, సురేష్ మహజన,రాపాక సంతోష్ జోగు సిద్ధార్థ,ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సి డి ఇ డబ్ల్యు కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గృహింస చట్టంపై అవగాహన సదస్సు



**ఘట్కేసర్ జులై 7 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఘట్కేసర్ సి డి ఈ డబ్లు కౌన్సిలర్ సునీత రెడ్డి, పరమేశ్వరి ఆధ్వర్యంలో గృహింస చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ సెక్టార్ ఎస్సై సాయి కిరణ్, స్నేహ మహిళా సొసైటీ బ్యాంక్ మేనేజర్ దుర్గేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ మహిళ పొదుపు సంఘాల మహిళలతో (50) గృహింస చట్టంపై అవగాహన నిర్వహించి, సి డి ఇ డబ్ల్యు సేవలను వినియోగించుకోవాలని వచ్చిన మహిళాలకు తెలియజేయడం జరిగింది. గృహింస ఎదుర్కొంటున్న వారి పరిసర ప్రాంతాల్లో ఇతర మహిళ సహాయ మరియు మద్దతు కోసం సిడి ఈడబ్ల్యు సెంటర్ను ఎలా సంప్రదించాలో వివరించారు. మహిళలందరూ సానుకూలంగా స్పందించారు, తదనంతరం కరపత్రాలు వారి వెంబడి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో స్నేహ మహిళ సొసైటీ బ్యాంక్ అకౌంటెంట్ ఆరుణ, అసిస్టెంట్ పుష్ప, ఫీల్డ్ ఆఫీసర్ వరలక్ష్మి, స్నేహ మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఆక్రమణ భూమి స్వాధీనం.. తహసీల్దార్ చిరంజీవి స్పందన....



**నమస్తే హైదరాబాద్ :**
మార్కాపురం మండలం చింతకుంట గ్రామ సర్వే నెం.71లో ప్రభుత్వ కుంట భూమిలో 0.30 సెంట్ల భూమిని ఆక్రమించిన ముంగమూరి బాదరయ్యపై చర్యలు తీసుకున్నారు. గతంలోనూ అక్రమ నిర్మాణం తొలగించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ప్రభుత్వం, మరలా జరిగిన ఆక్రమణను జేసీబీ సహాయంతో తొలగించింది. బాదరయ్యపై క్రిమినల్ కేసు నమోదు కోసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలైంది. తహసీల్దార్ చిరంజీవి, సర్వేయర్ సంజీవయ్య, వీఆర్వో గాలిబు, గ్రామ సర్వేయర్ టింకు పాల్గొన్నారు....

## సుభాని ఆధ్వర్యంలో వైఎస్ బొమ్మకు తుది మెరుగులు

**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు న్యూస్ : నేడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని పెదకూరపాడు స్థానిక ముస్లిం మైనారిటీ వైసీపీ కార్యకర్త, అభిమాని రేషన్ సుభాని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి తన సొంత ఖర్చులతో రంగులు వేయించారు విగ్రహాన్ని చక్కగా సుభాని తుది మెరుగులు దిద్దించారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు గ్రామ వైసిపి కార్యకర్తలు ఇమ్రాన్ ,ఇర్ఫాన్ సోదరులు, టెంట్ హౌస్ యాసీన్, ఆసిఫ్, కండే తదితరులు పాల్గొన్నారు





## తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు సహకరించండి

**నమస్తే హైదరాబాద్ :** ఖేలో ఇండియాతో పాటు ప్రతిష్టాత్మకమైన జాతీయ, అంతర్జాతీయ క్రీడలను తెలంగాణలో నిర్వహించేందుకు అవకాశాన్ని కల్పించాలని కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయాకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ క్రీడలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని.. కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. ఖేలో ఇండియా పథకం కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణుల ఎంపిక, ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు.

భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

అలాగే 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు.

## నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, స్థానిక సిఐ జువ్వాడి సురేష్...









**హసన్ పర్తి మండల్,**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఏనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 ముసలమ్మ కుంట గ్రామం లో వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు మరియు స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ సూచన మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నేడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి వాటి పని తీరును పరిశీలించిన వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, స్థానిక ఎనుమాముల పోలీస్ స్టేషన్ సిఐ జువ్వాడి సురేష్, ఎస్సై దిండిగుల రాజు...
అనంతరం సీసీ కెమెరాలు ప్రారంభానికి విచ్చేసిన ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ ను సిఐ సురేష్ శాలువాతో సత్కరించారు...ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ ఈ సిసి కెమెరాలు ప్రజల భద్రత, నేర నియంత్రతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ కోసం మా పోలీస్ స్టేషన్లో 24 గంటలు సీసీ కెమెరాలతో అనునిత్యం నిఘా వ్యవస్థలో ఉంటుందని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ సీసీ కెమెరాలు ఎవరైనా ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అలాగే సీసీ కెమెరాలు ఎవరి ఇంటి వద్ద ఉంటే వారు దాన్ని సంరక్షించేందుకు కృషి చేయాలని ఏదైనా సమస్య ఉన్న మా పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలన్నారు. అలాగే కాలనీలోని పిల్లలు మాదకద్రవ్యాలకు గంజాయికి దూరంగా ఉండాలన్నారు. గంజాయి సేవిస్తూ ఎవరైనా మీ చుట్టుపక్కల కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు...ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొలుసుల సంతోష్, బండ్ల సురేందర్, వెన్నెం రాజనర్స్, కొండా సదానందం, ఠాగూర్ సంధ్యారాణి, సరళ, కొండా ప్రమీల, మహబూబి తో పాటు కాలనీ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.....

## బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రిన్సిపల్ పదవికే వన్నె తెస్తా!

**ఏకేయూ కళాశాల నూతన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి**

**నమస్తే హైదరాబాద్ :** మూడేళ్ళ క్రితం ఏర్పడిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ గా ఇప్పటి వరకు వైస్ ప్రిన్సిపాల్ గా పనిచేసిన ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి సోమవారం లాంఛనంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ నిర్మలామణి మాట్లాడుతూ తనపై యూనివర్సిటీ ఉన్నతాధికారులు ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహించడమే కాకుండా తన పదవీ కాలంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడమే కాకుండా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ పదవికే వన్నె తెస్తానని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తాను నిర్వహించిన వివిధ హోదాలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉన్నతాధికారుల నుంచి, బోధన, బోధనేతర సిబ్బంది నుంచి మంచి సహాయ సహకారాలు లభించాయని, అదే విధంగా ప్రస్తుతం యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ హోదాలో బోధన, బోధనేతర సిబ్బంది నుంచి పూర్తి సహకారాన్ని పొందడం ద్వారా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రొఫెసర్ నిర్మలామణి తెలిపారు.అదే సమయంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల నందు విద్యార్థుల సంఖ్యను సైతం గణనీయంగా పెంపొందించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి సూచనల మేరకు ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ గా తనను నియమించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణిని తోటి సహచరులైన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఓ.ఎస్డి, పూర్వపు



ఏ.కే.యూ. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుత్తి రాజ మోహన్ రావు, ఏ.కే.యూ. పరీక్షల నియంత్రణ అధికారి (సి.ఈ), ఏకేయూ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సోమ శేఖరతో బాటు ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి చెందిన బోధన, బోధనేతర సిబ్బంది, ప్రొఫెసర్ నిర్మలా మణి శ్రేయోభిలాషులు,స్నేహితులు, బంధు మిత్రులు హృదయ పూర్వక అభినంధనలను తెలిపారు.

## అంకిత భావంతో పనిచేసి యూనివర్సిటీకి ప్రత్యేక గుర్తింపు తెస్తాం!



**నూతనంగా విధుల్లో చేరిన పలువురు అడ్మిన్లు అభినందనలు తెలిపిన సహచర అధ్యాపకులు,మిత్రులు**

**నమస్తే హైదరాబాద్ :**, ,విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో పనిచేసి నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొని వచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తామని ఏ.కే.యూ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కళాశాలల అభివృద్ధి మండలి (సిడిసి)డీన్ డాక్టర్ కే.వి.ఎన్. రాజు, నూతనంగా ఏకేయూ పరీక్షల నియంత్రణ అధికారి (సి. ఈ)గా విధులలో చేరిన ప్రొఫెసర్ జి. సోమ శేఖర తదితరులుపేర్కొన్నారు.స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు వారివారి నూతన విభాగాలలో లాంఛనంగా పదవీ భాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా సదరు అడ్మిన్లు మాట్లాడుతూ యూనివర్సిటీ ఉన్నతాధికారుల నిర్ణయాల ప్రకారం, యూనివర్సిటీ పరిధిలో గుర్తింపు పొందిన కళాశాలల యాజమాన్యాలు, యూనివర్సిటీ ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో సకాలంలో కళాశాలల గుర్తింపు, పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడి, మార్కుల జాబితాలను అందించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. పరిపాలనా పరమైన విధానాలలో భాగంగా ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం నందు ఇటీవల కాలంలో పలువురు అడ్మిన్లకు స్థానభ్రంశం జరిగింది. నూతనంగా పదవీ బాధ్యతలను చేపట్టిన సిడిసి డీన్ డాక్టర్ కేవిఎన్ రాజు, సి.ఈ ప్రొఫెసర్ జి. సోమ శేఖర తదితరులకు యూనివర్సిటీకి చెందిన సహచర అధ్యాపకులు, విశ్వ విద్యాలయంలో పని చేస్తున్న సిబ్బంది, పలు కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు హృదయ పూర్వక అభినందనలను తెలిపారు. మండలంలోని కరేడుకు గ్రామానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గురువారం రానున్నట్లు రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు వి. హనుమారెడ్డి తెలిపారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సోమవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండో సోలార్ కంపెనీ కి వ్యతిరేకంగా కరేడు రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా సిపిఐ రామకృష్ణ కరేడులో రైతులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను తెలుసుకుంటారన్నారు. అన్నతిరుపతి రావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు నెలకుదిటి వెంకటరావు జవ్వాది సతీష్





**నమస్తే హైదరాబాద్ :** కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : మహనీయుడు,స్వాతంత్ర సమరయోధుడు, పేదల పాలిట, పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ తెదేపా జిల్లా నాయకులు నెలకుదిటీ బుజ్జి, మరియు గిరిగారి తండ్రి దివంగత నెలకుదుటి వెంకట్రావుగారని మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత జవ్వాది నరసింహారావు కుమారుడు పెదకూరపాడు నాయకులు జవ్వాది సతీష్ ఆదివారం అన్నారు ఆయన వర్ధంతి పురస్కరించుకొని స్థానిక పంచాయతీ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు గొప్ప వ్యక్తులను గుర్తు చేసుకోవటం సమాజానికి మంచి పరిమాణం అని జవ్వాది సతీష్ అన్నారు నేటి యువత ఆయన మార్గంలో నడవాలని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు తెదేపా మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు బెల్లంకొండ గోపాలరావు, పెదకూరపాడు మండల మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, కల్వ అప్పారావు, బత్తుల మళ్లీ, డ్రిల్లు, కొర్లకుంట శ్రీనివాసరావు, ఫణి, మైనార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ మస్తాన్ షరీఫ్, ఇంతియాజ్ బిర్యాని ప్రోపరేటర్ ఇంతియాజ్, దిలీప్, ఎంపీపీ మీరయ్య కుమారుడు బెల్లంకొండ భార్గవ్, తదితర నాయకులు సతీష్ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

**నమస్తే హైదరాబాద్ :** ప్రతినిధి::ఏలూరు జిల్లా ముదినేపల్లి :: ముదినేపల్లి లో గృహ సంపర్క్ ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి కుటుంబ సభ్యులు దేశ ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాల పై గృహ సంపర్క్ ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమం కైకలూరు శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ సూచనలతో జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు శ్రీమతి సత్య వోలు నాగలక్ష్మి అధ్యక్షతన ఈరోజు ముదినేపల్లి లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ కైకలూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనీర్ భుజంగ వెంకట నరసింహారావు,, జిల్లా కార్యవర్గ సభ్యులు వత్తుమిల్లి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శిలు నీలం మల్లేశ్వరరావు ,కొల్లిపర నాగరాజు మండల ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి వెంకన్న, కొత్తపల్లి వెంకటపతి రాజు, పసుపులేటి నరసింహారావు చిట్టూరి శివప్రసాద్, మండల ఓబీసీ అధ్యక్షులు మీసాల సత్యనారాయణ, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు బండారు పాండురంగారావు, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు రెడ్డి నాగలక్ష్మి,, అసెంబ్లీ కో కన్వీనర్ అడుసుమిల్లి సాయి, మండల యువ విభాగ అధ్యక్షుడు తలగడదీవి రామకృష్ణ ,వీరబాబు తదితరులు పాల్గొన్నారు





## మానవ హక్కుల సమస్యల పరిష్కారానికై ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త అధికారులను కలిసిన జాతీయ మానవ హక్కుల సంస్థ బృందం




**నమస్తే హైదరాబాద్ : కర్నూలు** కర్నూలు జిల్లా మరియు పట్టణంలోని సంతోష్ నగర్ నందు లోకయుక్త కార్యాలయంలో లీగల్ డైరెక్టర్ జస్టిస్
గౌ శ్రీ మురళి రెడ్డి గారిని మరియు లోకాయుక్త కార్యాలయ రిజిస్టర్ వెంకటేశ్వర రెడ్డి గారిని పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకం కలిసిన జాతీయ మానవ హక్కుల రక్షణ సంస్థ నేషనల్ చైర్మన్ ఆర్ .కంబగిరి స్వామి అనంతరం ఆయన సోమవారం కర్నూలు లో ఆయన మాట్లాడుతూ సంస్థ నిర్వహించు అవగాహన కార్యక్రమాల గురించి విధుల గురించి పలు ప్రజల సమస్యల ను ఫిర్యాదుల రూపంలో తీసుకురావడమే కాకుండా వాటికి పరిష్కారం చేసి న్యాయం జరిగేంతవరకు విధులు నిర్వహిస్తామని ఆయన వివరించారు నేషనల్ చైర్మన్ వివరించారు ఈ కార్యక్రమంలో సంస్థ కర్నూలు జిల్లా చైర్మన్ అంజన్నయ్య గారు మరియు అనంతపురం జిల్లా ఉమెన్ సెల్ వైస్ చైర్మన్ షేక్ షహీన్ గారు బనగానపల్లె నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ బరిగల శ్రీనివాసులు గారు తదితర సభ్యులు వాలంటరీలు పాల్గొన్నారు



**నమస్తే హైదరాబాద్ : న్యూస్ : కర్నూలు** కర్నూలు జిల్లా కలెక్టర్ గారికి నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ నేషనల్ చైర్మన్ ఆర్.కంబగిరి స్వామి గారు జిల్లా లో ఉన్నా అన్ని కళాశాలల్లోహాస్టల్లో సామాజిక భద్రత గూర్చి రిప్రెండేషన్ ఇవ్వడం జరిగింది.బాలబాలికలకు భద్రత కొరకు ప్రతి గవర్నమెంట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లలో సీసీ కెమెరాలు కొన్ని చోట్ల పనిచేయడం లేదు. వాటి మరమ్మతులు చేపట్టి వాటిని పనిచేసే విధంగా చూడాలి. డేటా ను సీక్రెట్ గా భద్రపరచాలి.బాల్యవివాహాల పట్ల అవగాహన కొరకు మంత్లీ %శీఅషెవ వాఅవ% సామాజిక బాలికల బాల్యవివాహాలు పట్ల, సెల్ఫ్ ప్రొటెక్షన్, సమాజంలో రోజు జరుగుతున్న ఆడపిల్లపైన అగైత్యాలు జరుగుతున్నవి. కనుక అవగాహన సదస్సు జిల్లా వ్యాప్తంగా ఉన్నా జూనియర్ కాలేజ్ లలో, మోడల్ స్కూల్స్, కేజీబీవీ లలో, మహాత్మ జ్యోతి బాపూలే కాలేజ్ లలో ఒక 1 %ఎశీబతీ% ప్రోగ్రామ్ ను ప్రతి ఇంటర్, డిగ్రీ కాలేజ్ లల్లో కండక్ట్ ను చేయాలనీ ప్రిన్సిపాల్ లకు ఇన్ఫర్మేషన్ ను పాస్ చేయాలని అన్ని ప్రభుత్వ స్కూల్స్ లో, హాస్టల్లో లలో బాత్రూమ్ ల పరిశుభ్రత, పౌష్టిక ఆహారం గూర్చి ప్రతి తాలుక లెవెల్లో ఉ న్నా ఫుడ్ డిపార్ట్మెంట్ అన్ని చోట్ల విజిటింగ్ చేయాలని అదేవిధంగా 2009 విద్య హక్కు చట్టం ద్వారా ప్రైవేటు విద్యాసంస్థలలో నిరుపేద పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని మరియు నిరుపేద విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో గాని మరియు ఏపీ మోడల్ స్కూల్స్లో సీట్లు కేటాయించి వారు చదువుకోడానికి అవకాశం కల్పించాలని గౌరవ కలెక్టర్ వారిని సవినయంగా కోరడమైనది.కార్యక్రమంలో కర్నూలు జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ తలారి. అంజినయ్య, అనంతపురం ఉమెన్ సెల్ అధ్యక్షురాలు షాహినా బేగం, కొలిమిగుండ్ల తాలుక శ్రీనివాసులు గారు పాల్గొన్నారు.

## బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి.

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) రూ.85లక్షల (లక్ష డాలర్ల) విరాళం అందజేసింది. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం టాంపాలో నాట్స్ 8వ తెలుగు సంబరాల ముగింపు రోజైన ఆదివారం (ఈ నెల 6న) ఈ విరాళాన్ని ఆస్పత్రి చైర్మన్, సినీనటుడు నందమూరి బాలకృష్ణకు.. నాట్స్ సభల కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్, బోర్డు చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షుడు మందాడి శ్రీహరి, మాజీ అధ్యక్షుడు మదన్ పాములపాటి చేతులమీదుగా అందజేశారు. నందమూరి బాలకృష్ణ-వసుంధర దంపతులను జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించారు.

# కాంగ్రెస్ పథకాలు అర్హులకు అందడంలో శూన్యం.....

### అన్ని అర్హత ఉన్న అర్హులందరికీ పథకాలు అందించడంలో విఫలమైన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం.....
### కల్వకుర్తి ఇందిరానగర్ లో వెలుగులో.....
### సర్వే మొత్తం నామమాత్రం చెప్పేది ఒకటి చేసింది ఒకటి....

**నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శేఖర్:-**
గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం నిజమైన అర్హులను గుర్తించడంలో విఫలం.
నిజమైన అర్హులను అవమానపరిచిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం. ఇంట్లో ఒంటరి మహిళ .ప్రభుత్వ అన్ని అర్హత ఉన్న ఏ పథకం అందక నిరుత్సాహంతో ఓ బాధితుడు.
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ఇటీవల వెలుగులోకి వచ్చిన సన్ శేషనల్ న్యూస్ గత తెలంగాణ ప్రభుత్వంలో నిజమైన అర్హత గల బాధ్యత వ్యక్తులను గుర్తించడంలో భారీగా విఫలమైంది. ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అన్నిటికి అర్హత ఉన్న అమలు చేయడంలో పారదర్శకం చూపిస్తున్న పలువురు అధికారులు. వీళ్ళ ఇంట్లో నుంచి ఇస్తున్నట్లు అన్ని అర్హత ఉన్న అధికారులు చేతివాటం కోసం ఇలా చేయడం ఎంతవరకు సమంజసం ఓన్లీ పార్టీలకు మాత్రమే ఇస్తారా పార్టీలో పని చేసే వాళ్లకు ఇస్తారా నిజమైన అర్హులను గుర్తించడంలో విఫలం. ఆలోచించవలసిన విషయం ప్రజలు. కల్వకుర్తి డివిజన్ పరిధిలోనే ఇలా జరుగుతే మరి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో దీనిబట్టి అర్హత ఉన్న వ్యక్తులకు ఎంత న్యాయం జరుగుతుందో ఆలోచించవలసిన అవసరత ఎంతైనా ఉంది. ఒక ఇంటిలో తల్లికి ముగ్గురు కొడుకులు అయితే మూడు మూడు ప్రెసిడెంట్ లెటర్స్ ఇస్తున్నారు. పథకాలు అన్ని వర్తిస్తున్నాయి కానీ ఒక్కొక్కడు కున్న ఇంటికి మాత్రం ఒకటే సి రెండేసి పూల మాదిరిగా పొంతనలేని కారణాలు చెబుతున్నారు 20 సంవత్సరాల నుండి ఎలాంటి లబ్ధి లేకుండా. పథకాలకు నోచుకోలేని నిజమైన అర్హత గల వ్యక్తులు చాలా ఉన్నారు అన్ని వెలుగులోనికి వచ్చినా కూడా పారదర్శకత చూపిస్తున్న అధికారులు. రాజకీయ ఒత్తిడికి కొందరు అల్లిన అల్లికలు చిక్కుకొని నిజమైన అర్హులకు అన్ని పథకాలు అందించడంలో విఫలమైన వైనం. కల్వకుర్తి పట్టణంలో ఇంద్రనగర్ కాలనీలో నివసిస్తున్న శేఖర్ . కళాకారుడు జర్నలిస్ట్. ఎన్నో సంవత్సరాల తెలంగాణ రావడం కోసం తనవంతుగా ఎన్నో కార్యక్రమాలు చేశాడు కళాకారునిగా ఒక డాన్స్ క్లాస్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా శిక్షణ ఇచ్చాడు. సువర్ణాక్షలతో ప్రపంచంలో గుర్తించే విధంగా కల్వకుర్తిని తీసుకువెళ్లడం జరిగింది. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం నుండి చిన్న రూపాయి కూడా లబ్ధి పొందలేదు అన్నిటికీ అర్హత ఉంది. కానీ ఈ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందంటే అది కూడా శూన్యం. రేషన్ కార్డు సపరేటు అయ్యి 15. సంవత్సరాలు అవుతుంది. మరి అధికారులకు లంచం ఇవ్వాలా లేదా నాయకులకు జై జైలు కొట్టాల. కుల వివక్ష చూపుతూ నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం అధికారులు నాయకులు. లిస్ట్ వన్ లో పేరు ఉంది కానీ ప్రొసీడింగ్ రావడంలో కారణాలు ఎన్నో... అధికారులు నాయకులు వచ్చి శేఖర్ ఉన్న ఇంట్లో ఉండాలి అని శేఖర్ డిమాండ్ చేస్తున్నాడు. తల్లి ఒంటరి మహిళ భర్త లేదు ఇల్లు కూడా పాత ఇల్లు ఇంటి నిర్మాణం శిధిలా వ్యవస్థలో ఉంది . మరి దీనికి సంబంధించి ఫోటో వీడియోస్ సంబంధిత అధికారులకు



ఎన్నోసార్లు పెట్టడం జరిగింది ఓకే అన్నారు కానీ ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉంది.వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ బాధపడుతున్న కుటుంబానికి కనువిప్పు అవుతుంది వచ్చి నేరుగా తమ ఇల్లు సందర్శించాలని కోరుతున్నాడు శేఖర్. కలెక్టర్కు. ఎమ్మెల్యేకు కమిషనర్ కు ఎమ్మార్వో కు అందరి దృష్టిలో ఇల్లు లేదనేది చెప్పడం జరిగింది. అయినా కూడా ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉంది అధికారుల పరిస్థితి. మరి ఏది ఏమైనా నిజమైన అర్హత గల వ్యక్తులను గుర్తించి వారి ఇంటికి వెళ్లి వాళ్ళ స్థితిగతులు గమనించి లబ్ధిదారులను సెలెక్ట్ చేసుకోవాలి కానీ. ఇక్కడ భిన్నంగా పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు అధికారుల ఒత్తిడితో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదు ఇప్పుడైనా గమనించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక ఇంట్లో మూడు రెండు ఇచ్చిన పథకాలు వెంటనే తొలగించి నిజమైన అర్హులకు ఎంపిక చేసి నేరుగా ఇంటికి వెళ్లి ఎవరి ఒత్తిడి ప్రణయం లేకుండా నిజమైన ఆరోలను గుర్తించి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకం నిజమైన అర్హులకు అందేలా చూడాలి అంటూ బాధితులు కోరుతున్నారు.
లిస్టులో పేరు ఉంది మొదటి లిస్టులోనే పేరు వచ్చింది కానీ ప్రొసీడింగ్ లెటర్ మాత్రం రాలేదు.
ఇంటి పరిస్థితి దౌర్భాగ్యంగా ఉంది దీన్ని చూసైనా మరి అధికారులు చలిస్తారా లేదా నాయకుల మాట ఏకీభవిస్తారా వేచి చూద్దాం నిజమేనా అర్హులకు న్యాయం చేస్తారా చేయరా ఈ విషయం ఆర్టిఐ ద్వారా కూడా సమాచారం తీసుకుంటాము అని బాధితులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు




**నమస్తే హైదరాబాద్ : చిలుకూరు జూన్ 07 (దొంత గాని సైదులు చిలుకూరు మండల రిపోర్టర్ )**చిలుకూరు మండల కేంద్రంలో జూన్ 7 సోమవారం నాడు ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగన్ జీవన్రావు విగ్రహాలకు పూలమాలవేసి అనంతరం ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి కేక్ కట్చేసినారు.ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగ మాట్లాడుతూ 1994 జులై 7వ తేదీన ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ స్థాపించిన వ్యవస్థాపకులు గౌరవ మందకృష్ణ మాదిగ సుదీర్ఘమైన దశాబ్దాల పోరాటంలో ఎన్నో వడదొడుకులు ఎదుర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ స్థాపించినది ఏబిసిడి వర్గీకరణకైనా సమాజానికి ఎంతో మేలు చేసింది. అంబేద్కర్ రాసిన జనాభా ధమాస ప్రకారం ఎవరి వాటావారికి దక్కాలని పోరాటం విజయ సాధించిన మన జాతిపిత గౌరవ మందకృష్ణ మాదిగ భారతదేశ ప్రధాన నరేంద్ర మోడీ, మాదిగ జాతికి ఇచ్చిన హామీని ప్రజాస్వామ్యం చట్టబద్ధ ప్రకారం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జీలతో నిర్మించిన కమిటీ ఈ ఆరుగురు ఏబిసిడి విభజన కానందున మాదిగలకు ఉప కులాలకు అన్యాయం జరుగుతుంది అని తీర్పుని ఇవ్వడం జరిగింది. మందకృష్ణ మాదిగకు సమాజ సేవ గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఉద్యమంలో పనిచేసిన ఎమ్మార్పీఎస్ నాయకులకు గౌరవించి శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్, ఎం జి ఎఫ్ మండల అధ్యక్షులు కందుకూరి కృష్ణమూర్తి, ఎం ఎస్ పి మండల అధికార ప్రతినిధి మల్లెపువ్వు ఉపేందర్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కాంపాటి రంజిత్, మల్లెపంగు వీరబాబు,వడ్డేపల్లి రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదగా అర్థశాస్త్రంలో డాక్టరేట్ పట్టా ను అందుకున్న రామిశెట్టి శ్రీనివాస్

**నమస్తే హైదరాబాద్ :**" **హుజూర్ నగర్ ప్రతినిధి జూలై 07**వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయం లో ఈరోజు జరిగిన
23 వ స్నాత కోత్సవంలో హౌ తెలంగాణ గవర్నర్
జిష్ణు దేవ్ వర్మహౌహౌఅధ్యక్షతనహౌహౌఏర్పాటు చేయడం జరిగింది
ఈ కార్యక్రమం లోహౌసూర్యాపేట జిల్లాహౌహుజూర్ నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ రామిశెట్టి శ్రీనివాస్ గవర్నర్ చేతుల మీదగా అర్థ శాస్త్రం లో డాక్టరేట్ పట్టానుహౌహౌస్వీకరించడం జరిగింది తెలంగాణలోని గిరిజనుల ఆర్థిక మరియు జీవనస్థితిగతులపైహౌహౌనిర్వహించినందుకు గాను పరిశోధన పత్రం అందజేయడం జరిగింది
ప్రస్తుతం శ్రీనివాస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్వకుర్తి నందుఅర్థశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నా రామిశెట్టి శ్రీనివాస్హౌహౌహౌపాఠశాల విద్యను ఎన్ ఎస్ పి క్యాంపు స్కూల్లో, కళాశాల విద్యను కే ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశాడు
చిన్నతనం నుంచి ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతూ విద్యాభ్యాసం కొనసాగించాడు
వీరి కుటుంబం సీతారాం నగర్ లో కాలువ పక్కన గుడిసెలో నివాసం ఉండేవాడు తర్వాత కాల్వ వక్కనే ఇల్లు తీసేయడంతోహౌహౌరామస్వామి గుట్ట దగ్గర వాళ్ల తల్లిదండ్రులు నివసిస్తున్నారు రామిశెట్టిహౌహౌశ్రీనివాస్హౌహౌడాక్టరేట్ ( పి హెచ్ డి)( డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ )హౌతీసుకున్న సందర్భంగా హుజూర్ నగర్ పట్టణానికి చెందినహౌహౌచిన్ననాటి మిత్రులు సులువ శ్రీను,రమేష్ రెడ్డి, అంజయ్య,కృష్ణ,రవి మరియు కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది అభినందనలు తెలియ జేశారు,



## శాకాంబరీ దేవి అలంకారంతో వెలుగొందిన కొండాలమ్మాతల్లి





**నమస్తే హైదరాబాద్ :** :::: కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది:06.07.2025 ఆషాడమాసం సంధర్భముగా అమ్మవార్లకు శాకాంబరి అలంకారంలో ఆదివారం సెలవు అగుట వలన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తరించినారు. శ్రీ అమ్మవారికి మొత్తము షుమారు 12 టన్నుల వివిధ రకములైన కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లతో 2 దేవాలయములు మరియు ఆవరణ అంతయూ కూరగాయలు మరియు పండ్లతో విశేషముగా శాకాంబరి అలంకారణ చేయుట జరిగినది. శ్రీ అమ్మవారిని సుమారు 30,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. ఉచితంగా ఇచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. శ్రీ అమ్మవారిని ధర్శించుకోనుటకు విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేయటమైనది. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్.ఐ. వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలియచేసారని, వార్తగా ప్రచురించవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియజేసారు

## నేడు తెరుచుకోనున్న శ్రీశైలం గేట్లు!

**నమస్తే హైదరాబాద్ :** ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో సీజన్ ప్రారంభానికి ముందే వరద పోటెత్తడంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. మరోవైపు, శబరి, సీలేరు ఉపనదుల వరద ఉధృతి పెరగడంతో గోదావరి నీరు ఎరుపెక్కింది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 18.20 అడుగులకు చేరుకుంది. ఇక, గత నెల మొదటి వారం నుంచే ఇన్‌ఫ్లో పెరగడంతో మంగళవారం ఉదయం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తడానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు సతీ సమేతంగా ఉండవల్లి నుంచి నేరుగా హెలికాప్టర్‌లో నంద్యాలలోని సున్నిపెంటకు 11 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకుని 11:50-12:10 గంటల మధ్య కృష్ణమ్మకు జల హారతిఇచ్చి శ్రీశైలం గేట్లు ఎత్తుతారు. గతేడాది జూలై 29న శ్రీశైలం గేట్లు ఎత్తగా ఈ ఏడాది ముందస్తు వరదలతో 21 రోజులు ముందే గేట్లు తెరుచుకోనున్నాయి. జూలై మొదటి వారంలోనే గేట్లు ఎత్తడం గత పాతికేళ్లలో ఇదే తొలిసారి. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 192.53 టీఎంసీలకు చేరుకున్నాయి. గతేడాది 184 టీఎంసీలు ఉన్నప్పుడే గేట్లు తెరవగా ఈ ఏడాది ఎక్కువగా నీటిని నిల్వ చేశారు.







**నమస్తే హైదరాబాద్ :** జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే లక్ష్యానికి చేరువవుతామని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.నగరంలో ఆధునికరించిన వి ఆర్ సి పాఠశాలను ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంట రాగా పాఠశాల మొత్తం కలియతిరిగారు. డిజిటల్ తరగతి గదులను, రోబోటిక్ ల్యాబ్, హైడ్రోఫోలిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, వివిధ రకాల ఆట వస్తువులతో కూడిన ఆట స్థలాన్ని సందర్శించారు. ఉపాధ్యాయులను, ఆయాలను సైతం ఆత్మీయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు. విద్యార్థులతో కలిసి సరదాగా క్రికెట్, వాలీబాల్ ఆటలాడారు. అనంతరం వీఆర్సీలో నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మంత్రి లోకేష్ మాట్లాడుతూ 150 ఏళ్ల వీఆర్సి పాఠశాల గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఆనవాళ్లుగా మిగిలితే, పట్టుదల, క్రమశిక్షణకు మారుపేరైన మంత్రి నారాయణ అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఇతరులు అసూయపడే రీతిలో అధునాతన వసతులతో తీర్చిదిద్దిన ఎన్ సి సి గ్రూపును, మంత్రి నారాయణ కుమార్తె షరణి ని అభినందించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల ముందు అడ్మిషన్లు ముగిశాయి, సీట్లు లేవనే బోర్డు చూస్తేనే విద్యామంత్రిగా తనకు సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ఒక తరగతికి ఒక టీచరు ఉండే విధంగా రాష్ట్రంలో 9600 పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణ%శీ%లో భాగంగా చాగంటి వారి రచనలను పుస్తకాలలో పొందుపరిచామన్నారు. ఉపముఖ్యమంత్రి తరచుగా చెప్పే చెట్లను నాటాలి, వాటిని కాపాడాలనే ఉద్దేశంతో పిల్లలకు చెట్ల విలువను తెలియజేస్తూ వారికి గ్రీన్ పాస్ పోర్ట్ అందజేస్తామన్నారు. జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే లక్ష్యానికి చేరువవుతామని, అందుకు ఉదాహరణగా తాను ఎంచుకున్న మంగళగిరి నియోజకవర్గం, అలాగే విద్యా శాఖ బాధ్యతలను స్వీకరించటం వంటి వాటిని గుర్తు చేశారు. విద్యా శాఖను బలోపేతం చేసి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలనే తపనతోనే పవిత్రమైన బాధ్యతలను స్వీకరించానన్నారు.

సంవత్సరానికి రెండుసార్లు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ అవసరం..

విద్యార్థినీ విద్యార్థులు చదువులో ఏ స్థాయిలో ఉంటున్నారో, అలాగే ఇంటా బయట వారి ప్రవర్తన, ఆటపాటలు, తదితర అన్ని విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించేందుకు పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. సంవత్సరానికి రెండుసార్లు నిర్వహించాలన్నారు.

చిన్నారి యాచకులను దత్తత తీసుకుని చదివిస్తా..

వి ఆర్ సి పాఠశాలలో తమకు చదువు చెప్పించాలని గత శనివారం కమిషనర్ ను అభ్యర్థించిన చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్లు లను ప్రత్యేకంగా వేదిక పైకి పిలిపించి వారికి అడ్మిషన్ కల్పించడమే కాకుండా వారిని వ్యక్తిగతంగా దత్తత తీసుకొని చదివిస్తానన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసి విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించిందని, అందుకు నిదర్శనమే విఆర్ హైస్కూల్ యని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం మూసేసిన విఆర్ హైస్కూల్‌ను ఆధునీకరించి మళ్లీ తమ ప్రభుత్వ హయాంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పి4 కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిసి అధినేత రాజు, తన కుమార్తె షరణి ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. ఎన్నికల ముందు నెల్లూరుసిటీలో 94వేల ఇళ్లు ఉంటే 84వేల ఇళ్లను డోర్ టు డోర్ తిరిగానని, మురికివాడల్లో నిరుపేదల కష్టాలు స్వయంగా చూసి, వారి కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతోనే విఆర్ హైస్కూల్‌ను తిరిగి ప్రారంభించి ఆ నిరుపేద బిడ్డలకు అడ్మిషన్స్ కల్పించినట్లు చెప్పారు. తాను ఇదే హైస్కూల్‌లో 6 నుంచి డిగ్రీ వరకు చదివానని, ఇక్కడే అధ్యాపకునిగా పనిచేశానని, అప్పట్లో 6800మంది విద్యార్థులు చదువుకునేవారని ఆనాటి జ్ఞాపకాలను మంత్రి నారాయణ గుర్తుచేశారు. ఈ స్కూల్ పున: ప్రారంభానికి సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే అనుమతులు మంజూరు చేసి గొప్ప స్కూల్‌గా మార్చేందుకు సహకరించారని, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరులో పుట్టి బాగా స్థిరపడిన ప్రతిఒక్కరూ కూడా పి4 కార్యక్రమంలో భాగస్వామ్యులై పాఠశాలల అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన మాతృభూమికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో మంత్రి నారాయణ పేదవిద్యార్థుల కోసం ఉన్నతంగా విఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని కొనియాడారు. విఆర్ హైస్కూల్ అభివృద్ధికి సహకరించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మెగా డిఎస్సీ నిర్వహించి 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి లోకేష్‌బాబు చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. కష్టజీవులు, పేదల కోసం నిర్మించిన ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని, అందులో భాగమే ఈ విఆర్ హైస్కూల్ అని మంత్రి ఆనం అన్నారు. సుదీర్ఘ చరిత్ర గల విఆర్ హైస్కూల్‌కు సుమారు 45 సంవత్సరాలుగా తమ కుటుంబం మేనేజ్‌మెంట్ బోర్డులో పనిచేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విఆర్ హైస్కూల్‌కు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేశారన్నారు.

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకు వచ్చి మంత్రి నారా లోకేష్ విశేష కృషిచేస్తున్నారని తెలిపారు. లోకేష్‌బాబు ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో లీప్ (లెర్న్ ఎక్స్‌లెన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా విద్యకు సంబంధించి ప్రతి విషయం పై లోకేష్‌బాబు ప్రత్యేకదృష్టి పెట్టారన్నారు. పేద విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యా ప్రమాణాలతో గొప్పగా ఎదగాలని, మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలనే గొప్ప సంకల్పంతోనే మంత్రి నారాయణ విఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని చెప్పారు. తల్లిదండ్రులు కూడా ఇటువంటి అవకాశాన్ని వినియోగించుకొని, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధపెట్టి చదివించాలని, వారు మంచి పౌరులుగా ఎదిగేందుకు తమవంతు కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి పిలుపునిచ్చారు.

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విఆర్ హైస్కూల్ ప్రారంభంతో నెల్లూరు నగరంలో ఒక అద్భుతం సాక్షాత్కారమైందన్నారు. తాను విద్యాభ్యాసం చేసిన విఆర్‌హైస్కూల్‌ను ఆధునీకరించి ప్రారంభించడం తనకు మరపురాని, మధురమైన జ్ఞాపకంగా మిగిలిందన్నారు. పేదలకు ఈ పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇదే విధంగా విఆర్ కళాశాలను తీర్చిదిద్దాలని మంత్రులు నారా లోకేష్, నారాయణకు శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ ఆనంద్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాటి ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ 39 వ వర్ధంతి వేడుకలు



**నమస్తే హైదరాబాద్ : కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** బాబు జగజీవన్ రామ్ 39వ వర్ధంతి వేడుకలు క్రోసూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దనున్న డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర చైర్మన్ గార్లపాటి దాసు. పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు. అనంతరం గార్లపాటి దాసు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ పేద కుటుంబంలో జన్మించి సమానత్వం కోసం. సామాజిక న్యాయం కోసం. సమాజంలో అణగారిన కులాల హక్కుల కోసం. సంక్షేమ%శీ% కోసం కృషి చేసిన సంఘసంస్కర్త అని స్వాతంత్ర సమరయోధుడు అని స్వాతంత్రం అనంతరం 50 సంవత్సరాలు పార్లమెంటు సభ్యునిగా కేంద్రంలో కార్మిక శాఖ. రైల్వే శాఖ. వ్యవసాయ శాఖ. రక్షణ శాఖ. పలు శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసి ఆ పదవులకు విలువలు పెంచడమే కాకుండా మన దేశానికి ఉప ప్రధానిగా పనిచేసిన డాక్టర్ బాబు జగజ్జన రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు భారతదేశానికి చేసిన సేవలను గార్లపాటి దాసు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిలక రవికుమార్. మేదర రోశయ్య. కిన్నెర వెంకటేశ్వర్లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.

## క్యాబినెట్ నింపితే కాంగ్రెస్‌లో కల్లోలమే

రాష్ట్ర క్యాబినెట్‌లో పెండింగ్‌లో ఉన్న మూడు బెర్తులు ఖాళీగా ఉన్నంత వరకే అధికార పార్టీలో ఐక్యత కనిపిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకత్వం తెలివైందని, మంత్రి పదవులు ఆశిస్తున్న నేతలను ఊరిస్తూ ఆశల పల్లకిలో ఊరేగిస్తోందని వ్యాఖ్యానించారు. మొన్న మూడు క్యాబినెట్ పదవులు ప్రకటించినప్పుడు కాంగ్రెస్‌లో ఎంత రచ్చ జరిగిందో చూశామని అన్నారు. మిగతా మూడింటిని భర్తీ చేసిన మరుక్షణం పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు రోడ్డునపడటం ఖాయమని, అందుకే అధినాయకత్వం వాటిని పెండింగ్‌లో పెట్టిందని అన్నారు. సోమవారం బీజేపీ కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకు సవాల్ అని అన్నారు.



## ఇది పేదల ప్రభుత్వం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**నమస్తే హైదరాబాద్ :** కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం హస్నాబాద్ గ్రామంలో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మరియు రాష్ట్ర సీనియర్ నాయకులు గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి పాల్గొన్నారు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు

మై టీడీపీ యాప్' ద్వారా ఫిర్యాదులు నమోదు చేయించి, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు ఎమ్మెల్యే తీసుకున్నారు

కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి వివరించి, ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న విధానాలను తెలియజేశారు

లిరాష్ట్ర పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న అహర్నిశ కృషిని వివరించారు

ఏడాదిలోనే పెదకూరపాడు నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకొచ్చామని ఎమ్మెల్యే చెప్పారు

రాబోయే నాలుగేళ్లలో సమగ్ర అభివృద్ధికి నాంది పలుకుతాం" అనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్న ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, ఏపూరి నాగేశ్వరరావు క్రోసూరు నాయకులు మన్నెం శ్రీనివాసరావు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు కోసూరు ఎస్సై రవికుమార్ ఎమ్మెల్యే కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు జరగకుండా తన సిబ్బందితో రక్షణ కల్పించారు

## మొహరం పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం





**నమస్తే హైదరాబాద్ : కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ కోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా పీర్ల సావిటి వద్ద జరిగిన పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, రాష్ట్ర సీనియర్ తెదేపా నాయకులు వెన్న సాంబశివరెడ్డి ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు కంచేటి సాయి తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ %-% బెంగళూరు మధ్య ప్రయాణించే వారికి గుడ్ న్యూస్..

హైదరాబాద్ నుంచి బెంగళూరు ప్రయాణించే రైలు ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. అధిక డిమాండ్ కారణంగా వందే భారత్ ట్రైన్ కోచ్‌ల సంఖ్యను 16 కి పెంచుతూ ఇండియన్ రైల్వే ఉత్తర్వులు జారీ చేసింది. కాచిగూడ %-% యశ్వంత్‌పూర్ %-% కాచిగూడ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు 16 కోచ్‌లతో జులై 10 2025 నుంచి ప్రయాణికులకు అందుబాటులో రానుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ ప్రకటనలో తెలిపారు. 10.07.2025 నుంచి కాచిగూడ %-% యశ్వంత్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సీటింగ్ సామర్థ్యం 530 నుండి 1,128కి పెరగనుంది. రైలు నెం. 20703/20704 కాచిగూడ %-% యశ్వంత్‌పూర్ %-% కాచిగూడ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మొదట 08 కోచ్‌ల కూర్పుతో ప్రవేశపెట్టారు..

## హస్నాబాద్ పీర్ల పండుగలో ఎమ్మెల్యే భాష్యం





**నమస్తే హైదరాబాద్ : కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** పల్నాడు జిల్లా క్రోసూరు మండల హస్నాబాద్ గ్రామంలో మొహరం పండగ సందర్భంగా పీర్ల సావిటి వద్ద జరిగిన పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, కంచేటి సాయి, ఏపూరి నాగేశ్వరరావు, మన్యం శ్రీనివాసరావు, నందిగాం ఆశీర్వాదం, సైదా, గరిట బాలకృష్ణ, ఉయ్యందన నాయకులు రామారావు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు కోసూరి ఎస్సై రవికుమార్ తన సిబ్బందితో ఎలాంటి అవాంతరాలు జరగకుండా కార్యక్రమానికి ఎమ్మెల్యేకి రక్షణ కల్పించారు

## భట్టితో ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల భేటీ

గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సర్కారు ముందు ప్రైవేటు కాలేజీల యాజమా న్యాలు కొత్త ప్రతిపాదన ఉంచాయి. ప్రతి ఏటా దాదా పు రూ.2,500 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్న నేపథ్యంలో.. కొత్తగా ఎస్బీఐ ఎడ్యుకేషన్ ఎపెక్స్ బ్యాంక్ ఏర్పాటు చేసి, దీని ద్వారా ఉన్నత విద్యాసంస్థల ఆర్థిక లావాదేవీలన్నీ నిర్వహించాలని కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు కోరారు.సోమవారం డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్కతో జరిగిన సమావేశంలో తె లంగాణ ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఎన్. రమేశ్‌బాబు మాట్లాడుతూ ఆ బ్యాంకు నిధుల వడ్డీలతోనే చెల్లించవచ్చన్నారు. తమ ప్రతిపాదనపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని, సీఎస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారని ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు తెలిపాయి. ఆ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందని వెల్లడించాయి.

